# ఆంధ్రనాయక శతకము

## కాసుల పురుషోత్తమకవి

సీ. శ్రీమదనంత లక్ష్మీ యుతోరః స్థల- చతురాననాండ పూరిత పిచండ

ధర చక్ర ఖడ్గ గదా శరాసనహస్త- నిఖిల వేదాంత వర్ణిత చరిత్ర

సకల పావన నదీ జనక పాదాంభోజ- దమణీయ ఖగకులోత్తమ తురంగ

మణి సౌధవ త్ఫణామండ లోరగతల్ప- వరకల్పకోద్యాన వన విహార

తే. భాను సితభాను నేత్ర సౌభాగ్యగాత్ర-యోగిహృద్గేయ భవనైక భాగధేయ

చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 1

సీ. వైజయంతీధామ వర్ణిత సుత్రామ- శోభననామ లోకాభిరామ

కువలయశ్యామ వికుంఠపట్టణధామ- శ్రుతిహితనామ దైవతలలామ

కృత్యదైత్య సంగ్రామ గీతార్థ పరిణామ- యదుకులాంబుధిసోమ అఘవిరామ

సంగర జిత భౌమ రంగద్గుణస్తోమ- త్రిభువన క్షేమ వర్ధిష్ణుకామ

తే. దాసులము గామ? నీ పేరు దల(చుకోమ?-కొసరితిమి ప్రేమ కోరిన కోర్కు

లీవ?

చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! ౨

సీ. మానుషహర్యక్ష మార్తాండ సోమాక్ష- త్రిభువనాధ్యక్ష కౌంతేయపక్ష

మదనకోటివిలాస మంజుల దరహాస- శ్రీహృన్నివాస కౌశేయవాస

శార్ఙ్గకోదండ పిచండ భృతాజాండ- వినుతవేదండ రవిప్రచండ

దీనశరణ్య విద్విట్భేద నైపుణ్య- భక్తానుగణ్య దిక్ప్రభువరేణ్య

తే. సిద్ధసంకల్ప అవికల్ప శేషతల్ప-నిష్కలంక నిరాతంక నిరుపమాంక

చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! ౩

సీ.  గోవింద ముచికుంద సేవిత పాదార- వింద నిత్యానంద విశ్వతుంద
శ్రీమంత విజయలక్ష్మీకాంత నిర్మల- స్వాంత భక్తోద్యాన వనవసంత
అఘనాశ కోటిసూర్యప్రకాశ వరేశ- విజితాశ సన్మనోంబుజ నివేశ
సద్గుణ గేహ వాసవనీల సమదేహ- బంధురోత్సాహ సువర్ణవాహ

తే.  పండితస్తోత్ర చారిత్ర పద్మనేత్ర-మధుర మంజులభాష సమస్తపోష
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ!  4

సీ.  శ్రీకాకుళము భక్తలోక చింతామణి- శ్రీకాకుళము సుకృతాకరంబు
శ్రీకాకుళము ధరాలోక వైకుంఠంబు- శ్రీకాకుళము మర్త్యసేవితంబు
శ్రీకాకుళము వేదసిద్ధాంత మహిమంబు- శ్రీకాకుళము హతవ్యాకులంబు
శ్రీకాకుళము మహాక్షేత్రావతంసంబు- శ్రీకాకుళము సర్వసిద్ధికరము

తే.  తెలియ శ్రీకాకుళంబు నీ దివ్యదేశ-మాంధ్రనాయక నీవె శ్రీహరివి నిజము
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ!  5

సీ.  ఇంద్రనీలచ్ఛాయ లీను నెమ్మేనిపైఁ- గనకాంబరప్రభ గ్రందుకొనఁగఁ
బర్వసుధాంశు శోభసముజ్జ్వలవక్త్ర- మున నూర్ధ్వపుండ్రము ముద్దు గుల్క
నెగుభుజంబుల ధగద్ధగితాంగద ద్యుతుల్- మూర్ధరత్నకిరీటమునఁ జలింప
వర్ణితోరస్థలి వైయంతిక కౌస్తు- భాంతర శ్రీదేవియంద మమర

తే.  రమ్ము దర్శన మిమ్ము ఘోరములఁ జిమ్ము-మభయ మిమ్ము భవత్తత్త్వ
మానతిమ్ము
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ!  6

సీ. కలిగినప్పుడె కన్న తలిదండ్రు లెన్న నే- నిసువు మాటాడంగ నేర్చె జగతి
జయలిజగంబు లంబకు నిజోదరమునం- దేబిడ్డ చూపించె నిద్ధరిత్రిఁ
దొడలపై ముద్దుగా నిడుకొన్న జనని కే- పసిపిల్ల కొండంతబరువు దోఁచెఁ
దల్లిచెంగటనుండి యిల్లిల్లుఁ జొచ్చి యే- కుఱ్ఱఁ డింతుల బల్మిఁ గూడ నేర్చె

తే. నాబుడత వీవెరా యబ్బ! యబ్బురంపు-కతలమారివి నీ వెఱుంగనివి గలవె?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 7

సీ. వరమిచ్చినట్టి శంకరుని కెగ్గు దలంచు- భస్మాసురుని పేరుఁ బాపినావు
తనయిల్లుఁ గాచు సుగ్రుని బోరుటకుఁ బిల్చు- బాణుచేతులు తెగఁ బఱికినావు
తొలుమిన్కు లజుని మ్రుచ్చిలి గొన్న సోమకుఁ- జంపి విద్యలు ధాత కంపినావు
బలిమి దైత్యులు సుధాకలశము న్గొన వారి- వంచించి సురలకుఁ బంచినావు

తే. నిఖిలదైవత కార్యముల్ నిర్వహించు-నీకు నిజకార్యము భరంబె నిర్వహింప!
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 8

సీ. అచట లే వని కదా యరచేతఁ జఱచెఁ గ్రు- ద్ధత సభా స్తంభంబు దానవేంద్రుఁ
డచట లే వని కదా యస్త్రరాజం బేసె- గురుసుతుం డుత్తరోదరమునందు
నచట లే వని కదా యతికోపి ననిచెఁ- బాండవు లున్నవనికిఁ గౌరవకులేంద్రుఁ
డచట లే వని కదా యాత్మీయసభను ద్రౌ- పది వల్వ లూడ్చె సర్వధ్వజుండు

తే. లేక యచ్చోటులను గల్గలేదె ముందు-కలవు కేవల మిచ్చోటఁ గల్గు టరుదె
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 9

సీ. అంచితాఖండ దీపారాధనల చేత- దీపించు నెప్పుడు దేవళంబు
అగరుసాంబ్రాణి ధూపార్పణంబులచేత- భవనం బ దెప్పుడుఁ బరిమళించు
నతినృత్యగీత వాద్యస్వనంబులచేత- నెప్పుడుఁ గోవెల యెసక మెసఁగు
నఖిలోపచార సమర్పణంబులచేత- మెఱయు నెప్పుడుఁ దిరుమేను కళల

తే. నిపు డొకించుక లోభిత్వ మెనసి నట్లు-దోఁచుచున్నాఁడ విట్టియద్భుతము గలదె
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 10

సీ. భక్తిఁజేసిన శిలాప్రతిమ మాత్రమే కాని- హరి యిందుఁ గలుగునా యనెడువారు
స్వామి యిం దుండిన సత్యంబుఁ జూపక- యుండునే యని పల్కుచుండువారు
బుద్ధావతారంబుఁ బూనినాఁ డఖిలంబుఁ- గని కనన ట్లుండు ననెడువారు
దేవతామహిమంబు దెలియునో యేమేమి- నడువ నున్నదో యని నుడువువారు

తే. నీకు నిత్యోపచారముల్ లేకయున్న-లోకు లి ట్లాడుకొండ్రు పరాకిదేమి
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 11

సీ.  ధర నూటయెనిమిది తిరుపతులందు శ్రీ- కాకుళం బరయఁ బ్రఖ్యాతమేని
యాంధ్రనాయకుఁడ వం చఖిలదేశంబుల- నిన్నుఁ గీర్తించుటే నిజమయేని
వైఖానసోక్తికి వంచన రాకుండ- నెరలు చూపినమాట నిజమయేని
వైకుంఠుఁడవు స్వయంవ్యక్తిగా మర్చావ- తార మొందినమాట తథ్యమేని

తే.  వివిధ పూజోత్సవములు నిర్విఘ్నములుగఁ-జేసికొనకున్న నీకుఁ బ్రసిద్ధి గలదె
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ!  12

సీ.  మానితంబుగ గరుత్మద్ధ్వజారోహణం- బెప్పుడొనర్తువో చెప్పుమయ్య!
గరిమతో నీ తిరుక్కల్యాణసంభ్రమం- బెప్పు డెప్పుడొ వేగ చెప్పు మయ్య
రమతో మహోన్నతరథ మెక్కి తిరువీథు- లెప్పు డేతెంతువో చెప్పు మయ్య
ధరణి నభ్యాగతదాన ప్రజాబృంద- మెప్పుడు బలియునో చెప్పు మయ్య

తే.  వత్సరోత్సవ వీక్షణవాంఛ జనుల-కెపుడు ఫలియించునో యానతీయు మయ్య
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ!  13

సీ.  తగునట్లు తిరుమేను తా నామతింపుచు- మిన్న పీతాంబరం బున్న దనుచుఁ
గమలతోఁ బుట్టిన కౌస్తుభం బది పోవఁ- దక్కు సొమ్మది నీకు తక్కె ననుచు
లలితరత్న ద్యుతి మొలచినట్లు కిరీట- ముత్తమాంగముఁ బాయ కున్న దనుచు
మండితమాణిక్యకుండలంబులు కర్ణ- యుగళితోఁ బుట్టిన ట్లున్న వనుచు

తే. నిండుకొన్నావు గడియించు నేరుపరిపె-ప్రావలువ బ్రారువాణముల్ బ్రాఁతి యేమి?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 14

సీ. వంచన గాదె దివ్యక్షేత్రపతులలో- మంత్రార్థకృత్యము ల్మాని యున్న?
నపకీర్తిగాదె లోకాలోకములయందు- వత్సరోత్సవములు వదలి యున్న?
నగుబాటు గాదె యన్యమతస్థజనులలో- నిజదాసకోటి మన్నింపకున్నఁ?
బరిపాటి గాదె యల్పజ్ఞానమతులలో- దేవతామహిమంబుఁ దెలుపకున్న?

తే. నేఁటిదా నీ ప్రతిష్ఠ వర్ణించి చూడఁ-బాడి దప్పిన బలునిందపాలు గావె?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 15

సీ. తిరునాళ్ళతఱి వచ్చెఁ బరిపరివిధముల- నెలమి సామగ్రిఁ జేయింప వేమి?
సేవకు లందందు సేవింప భావింప- తిరువీథుల రథంబుఁ ద్రిప్పవేమి?
వృజిన మెల్లఁ దొలంగు నిజ మంచుఁ బ్రజ లెంచు- పరమప్రసాదంబుఁ
బంచవేమి?
దివ్య దేశం బిది తీర్థంబు సార్థంబు- చక్రతీర్థము కృప సలుప వేమి?

తే. హరము గావించి నీయన్వయంబు లెత్తి-కీర్తి నిందఁగ వర్ణించి గేలిపఱతు
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 16

సీ. చెల్లింపఁ దగునె వ్రేపల్లెలోఁ గల వెట్టి- గొల్లయిల్లాండ్రను గొల్లగొనఁగ?
మెక్కంగఁ దగునె ము న్నెక్కిండ్లలో నుట్ల- కెక్కి పాల్వెన్నలు డొక్క నిండ?

మ్రుచ్చిలఁ దగునె మఱ్ఱుచ్చి జలక మ్మాడు- మచ్చెకంటుల కోక లిచ్చకముగ?
మ్రొక్కంగఁ దగునె ముం దొక్కపువ్వునకుఁ దాఁ- గక్కసించినయాలి
కక్కజముగ

తే. నిట్టి నగుబాటుపనులు నీ వెన్ని కలుగఁ-జేసినాఁడవు మంచిప్రసిద్ధకుఁడవె
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 17

సీ. అబ్బు కో గలవొ కాయక్లేశ మొనరించుఁ- దేవాసురు లటుండ
దివ్యరమను
దోచుకోఁ గలవొ చే సాచి లోకము లాచి- బలిమహాదాత వైభవము లెల్ల
రాఁ దీయఁగలవొ సత్రాజిత్తుఁ డీకున్న- మణిశమంతక మొక మమతఁ గొల్పి
నాటించఁ గలవొ సన్న కసన్నసె వనంబు- పెట్టు మ్రాన్పెకలించి పెరటిలోనఁ

తే. దెచ్చుకొన వేమి వస్త్రాన్నదీపధూప-గంధ తాంబూలములకైన గడన దెలిసె
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 18

సీ. తలను బింఛెపుదండ ధరియించవలె గాని- మణికిరీటము బెట్ట
మనుజపతివె?
గళమున వనమాలికలు పూనవలెఁ గాని- హారము న్వేయ దేశాధిపతివె?
కరమున మురళి చక్కఁగఁ బూనవలెఁ గాని- శాతాసిఁ బూనంగ
క్షత్రియుఁడవె?
తనువు గోక్షీరవాసన గుప్పవలెఁ గాని- చందనం బలఁద రాజవె తలంప?

తే. నెల్లలోక మెఱింగిన గొల్లవాఁడ-వేది కుల మింత రాజస మేమి నీకు
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 19

సీ. కన్నవారల మున్ను గారాగృహంబున- విడిచి పాఱితివి నీ కడిమి యేమి?
పగవాఁడు పురిటిలోఁ బట్టి నెత్తుకపోవఁ- దమకించుచున్న నీ ధైర్య మేమి?
ముద్దుమన్నని గోప్యముగ నొండు బంధింపఁ- దెలియన ట్లున్న నీ తెగువ యేమి?
పైరిధాటికి నోడి వనధి మధ్యమునందు- నిలు గట్టుకొన్న నీ బలిమి యేమి?

తే. విఱిగి తిరి గెన్నఁడెన్నఁడో తఱి యెఱింగి-యొరుల నడఁచితి వది యేమి భరము నీకు?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! ౨౦

సీ. భిల్లాంగనాదంతపీడిత ఫలభుక్తి- హేయంబు దోఁచలే దింత నీకు
సంక్రందనాత్మజ స్యందన సారథ్య- మెరుసుగాఁ దోఁచలే దింత నీకు
గోపాలకానేక గోవత్సపాలనం- బెగ్గుగాఁ దోఁచలే దింత నీకు
వ్రజబాలికా ముక్తవస్త్రాపహరణము- హీనమ్మై తోఁచలే దింత నీకు

తే. నుచ్చనీచంబు లెఱుఁగక యిచ్చఁ జేయు-చేష్ట లివి భక్తహితమతిఁ జేసి తండ్రు
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! ౨౧

సీ. విమతభూపతు లెట్లు విముఖులై పాఱిరో- రాజపీఠం బెక్కరాని నీకు
కుంభినీధవు లెట్లు కూ(తుండ్ర నిచ్చిరో- కుల మొల్లకయె నీకు గోపకునకు
సుందరీమణు లెట్లు చూచి మోహించిరో- క ప్పగు మైచాయ గలుగునీకు
దాసజనం బెట్లు దాస్యంబు సలిపిరో- తిరియువానిని మారు తిరియు నీకు

తే. మమత నీలీల లటు సూచి బ్రమసి రేమె-తగుదువే యిట్టిఘనతకు
దంభభూప
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! ౨౨

సీ. విక్రమాక్రమిత భూచక్రు( డౌ హేమాక్షు- పాం గణంచుటలు
కోణంగితనము
కరగతామృతకుంభ గర్వితాసురకోటి(- దూల(గొట్టుటలు గయ్యాళితనము
కుచపూర్ణ విషదుగ్ధకుటిల యౌ పూతన- పేరు మాయించుట పిల్లతనము
కంసపురీ ద్వారగమనావరోధి యౌ- మదకరి నీడ్చుట మకురుతనము

తే. వడిగలతనంబులా యివి? గడన యేమి-కొద్దిపను లివి నీ కిది
పెద్దతనమె?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! ౨౩

సీ. కెరలి కంసు(డు నిన్ను నఱక( గాచినవాని- బారి సోదరి( ద్రోచి
పాఱినావు
సరిపోర నరకు నొంచ(గ లేక చేతివి- ల్లాలిచే నిడి దండ నలరినావు
తెగడి బంధువు లాజి( దిట్టి కొట్ట(గ నోర్చి- పైదర్భ( జేపట్టి వచ్చినావు
దర్పకోద్ధతి కెంతొ తత్తరపడి నిజ- స్త్రీ పదాబ్జముల( జే మోపినావు

తే. నీ పరాక్రమ మిట్టిది నిఖిలజగము-లాజ్ఞ మీఱక నిల్చుట యద్భుతంబు
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 24

సీ. వ్రేపల్లెలో గొల్లవెలఁదులు గొట్ట రా- దొడిదొడి యిల్లిల్లుఁ దూఱలేదొ
రాసకేళికయందు రమణులా యెందఱో- చుట్టి పట్టినఁ బాఱఁ జూడలేదొ
పదియాఱు వేల గోపకుమారికలు తేఱి- పాఱఁ జూచిన మతి భ్రమయలేదొ
ప్రణయవాదంబున భార్య లా యెనమండ్రు- గసరివేసినఁ గూర్మిఁ గొసరలేదొ

తే. తలిరుబోఁ డుల యెదుటఁ దత్తరము గలుగ-నేవు పరరాజముఖమున
నిలువ గలవె
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 25

సీ. ఆలు నిర్వాహకురాలు భూదేవి యై- యఖిలభారకుఁ డనునాఖ్యఁ దెచ్చె
నిష్టసంపన్నురా లిందిర భార్యయై- కామితార్థదుఁ డన్న ఘనతఁ దెచ్చెఁ
గమలగర్భుఁడు సృష్టికర్త తనూజుఁడై- బహుకుటుంబకుఁడన్న బలిమి దెచ్చెఁ
గలుషవిధ్వంసిని గంగ కుమారి యై- బతితపావనుఁ డన్న ప్రతిభఁ దెచ్చె

తే. నాండ్రు బిడ్డలు దెచ్చుప్రఖ్యాతి గాని-మొదటినుండియు నీవు
దామోదరుఁడవె
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 26

సీ. కడలి రాయనిముద్దుకన్నియఁ బెండ్లాడి- యూఁచఁగా నిల్లట ముండు
టేమి
సహజ నొక్కర్తెను షండ పాండవునకుఁ- బెండ్లిఁ జేసితి నీవు పెద్ద వేమి
చిరరతిప్రౌఢను జిన్నబిడ్డని కీవు- గూర్చితి వారీతి గూడు నేమి
యుగములనాటి పెన్మగువను ముసలన్న- కొగిఁ జేసితివి తగుం దగు మఱేమి

తే. తెలియ నవ్యక్తుఁడవు గావు తెలిసికొన్న-నిట్టివాఁ డని తెలియలే దెవ్వరికిని
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! ౨౭

సీ. నీ జ్యేష్ఠపుత్త్రుఁ డెన్నికకు రాని యశాశ్వ- తపుఁ బను ల్సేయు సంతతము
జగతి
వేరొక ముద్దుకుమారుఁడందఱిమోహ- లతల స్త్రీపురుషుల లంకెఁ బెట్టు
నీతలోదరి లోకమాత పక్షాపక్ష- దృష్టిఁ జంచలవృత్తిఁ దిరుగుచుండు
నీ వనన్యకృతాది నిబిడమాయావిధా- నుల జేయు దెవ్వరిఁ దొలఁగనీక

తే. నొకరికంటె గుణాధికు లొకరు మీరు-ఇంతచక్కన దెలిసె
మీయింటివరుస
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! ౨౮

సీ. సకలంబు నీవ య్యె మొకమట్టియాకుపై- నిచ్చఁ బరుండునాఁ డెంత
గలవో!
తన బిడ్డఁ డని యశోదాదేవి పొత్తుల- నిడుక ముద్దాడునాఁ డెంత గలవో!
తక్కులమారత్త దక్కించుకొనఁగ ని- న్నెత్తుక పెంచునాఁ డెంత గలవో!
భయలేశ మెఱుఁగక బల్గా ముపడగపై- గంతులు వైచునాఁ డెంత గలవో!

తే. పరువు గలవాఁడ వేమి ప్రాఁబల్కు లంచు-దెలియ వలిముక్కు ముల్లంత
తలవొ! లేవొ!
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! ౨౯

సీ. కల్లరు ల్గాని వ్రేపల్లెవా రందఱు- హర్షింప నచట నీయాట సాగె
మధురాపురీవరమనుజు లామోదించి- మన్నింప నచట నీయాట సాగె
ద్వారకాపట్టణధన్యులు నినుఁ గోరి- కొల్వఁగా నచట నీకొల్వు సాగెఁ
గరిపురధర్మజుం డురురాజసభ నిన్ను- భూషింప నచట నీమురువు సాగె

తే. నెరుక మాలినవారుఁ నీపరువు దలఁతు-రేమి నీపాంకములు సాగు నేమి
యచట?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! ౩౦

సీ. దూడలలోఁ బెరదూడ మేయఁగఁజూచి- యట్టె పట్టుక చావఁగొట్టవలెనె
పాడవ రా వేగ నాబోఁతుకొమ్ములు పట్టి- విడువక దానిపై రుడుపవలెనె
ముక్కుతోఁ జెనకిన కొక్కెరాయనిఁ బట్టి- పెర వొప్పఁగా మెడ విఱువవలెనె
తన్నుఁ బో తని మృగాధమ మంచు నెంచక- తొడరి గార్ధభమును
ద్రుంపవలెనె

తే. మేమి ఘనకార్యములు చేసి తిద్ధరిత్రి-నెన్నటికి నీ వొనర్చిన విట్టిపనులె
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! ౩౧

సీ. కవ్వడి కెంత చక్కఁగ బోధ చేసిన- నితరహింసాకర్మ మిష్టపఱుప
రాయబారం బెంత రసికత నడిపిన- ననికి భారతుల నాయత్త పఱుప
విశ్వరూపం బెంత విమలతఁ జూపిన- నోర్వని కురురాజు నులుకు పఱుప
విలుఁ బట్ట నని యెంతొ చెలిమిగఁ బలికిన- నవల సుయోధను నాసపఱుప

తే. పోరు చంపక చుట్టముల్ పోర నీల్గఁ-జూచుచుంటివి యేనాఁటి చుట్ట
మీవు?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 32

సీ. శ్రీమద్వికుంఠపురీ వరేశుఁడ వయ్యు- గొల్లపల్లెల నుండఁ గోరు టేమి
యక్షీణలక్ష్మీ కటాక్షవీక్షుఁడ వయ్యుఁ- ద్రోవ లే కింటింటఁ దోఁచ నేమి
భూరి చతుర్దశ భువనావనుఁడ వయ్యుఁ- గడువేడ్కఁ దొఱ్ఱులఁ గాయ నేమి
సన్మునిదేవతా సంభావితుఁడ వయ్యు- నాలగావరులతో నాడ నేమి?

తే. గొప్పలో గొప్పవాఁడవు కొలదిలోనఁ-గొలదివాఁడవు ని న్నెట్లు గొలువ
వచ్చు?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 33

సీ. దుర్యోధనుం డవధ్యుఁడ వంచు మానెఁ గా- కలుక బంధింపఁగాఁ దలఁప
లేదె?
గోపాలుఁడవు పూజఁ గొందువేరా యని- సభ నిన్నుఁ దిట్టఁడే చైద్యుఁ డెదిరి?
నీలాంఛనంబులఁ బోలు చిహ్నలు దాల్చి- తానె నీ వనఁడె యుద్ధతినిఁ
బౌండ్రుఁ?
డెవ్వరుఁ బట్టలే రేను బట్టెద నంచు- యవనుండు దరుమఁడే యాహవమున

తే. నృపులు కొందఱు పెఱచిరే నీకు మున్ను-ప్రాణముల కాసపడరేని
భండమున
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 34

సీ. రాజు లెవ్వరుఁ బఙ్క్తిభోజన మిడకున్న- దాసునింట భుజించి
తనియలేదొ?
బంధువు లెవ్వరు గంధ మీ కుండిన- మువ్వంకలది పూయ మురియలేదొ?
దొర లెవ్వరును బూలసరము లీకుండినఁ- దెలిసి మాలికుఁ డీగ నలరలేదొ?
ప్రభువు లెవ్వరు వస్త్రబహుమాన మీ కున్నఁ- దెచ్చి యిచ్చిన చాకి మెచ్చలేదొ?

తే. పాటి సేయంగ నేరాజు బంధుగుఁడవొ?-మున్నె నీపస దెలిసిన దెన్న నేమి?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 35

సీ. నాఁగలి రోఁక లన్నకు నిచ్చి శంఖాది- పంచాయుధము లీవు పట్టినావు
తాటిటెక్కెంబు కోర్తల పెద్ద కెత్తించి- గరుడధ్వజం బీవు గట్టినావు
పెలరాని కఱవోని వలువ జ్యేష్ఠున కిచ్చి- కనకాంబరం బీవు గట్టినావు
మద్య మగ్రజునకు మత్తిలఁ దావించి- జున్ను బాల్ పెరుఁ గీవు జుర్రినావు

తే. తగువరిపె యన్నదమ్ముల ధర్మ మీపె-తీర్చవలెఁ గాని మఱియొండు
తీర్పఁగలఁడె
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 36

సీ.  అప్పనంబులు గొన్న నఖిలదిఙ్మండలే- శ్వరులచే వేంకటాచలనివాసుఁ
డరుదుగా నరువదా ఱవసరంబులు మహా- భోగంబుఁ
గొనునీలభూధ్రవరుఁడు
పానకం బాలు సాఁబాలు భక్తుల కిచ్చి- మెసఁగును మంగళాద్రీశ్వరుండు
పుట్టకొలంది మైపూఁతఁగాఁ గొను మంచి- గంధంబు సింహనగ ప్రభుండు

తే.  సాటిసాములరీతి నిచ్చోట నీవు-మూర్తిమంతంబుఁ జూపక కీర్తి గలదె?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ!  37

సీ.  బొచ్చెచేఁపకు నైన మచ్చరం బున్నది- తాఁబేటి కైన సత్త్వంబు గలదు
డీకొన్న నడవిపందికిఁ గల్గు రోసంబు- తెరనోటినరుఁడైనఁ దెగువ సేయుఁ
బొట్టివానికి నైన దిట్టతనం బుండు- బాపని కైన దర్పంబు గలదు
చుంచురాజున కైన శూరత్వ మున్నది- ముసలికి నైనఁ జేపుష్టి గలదు

తే.  సిద్ధ మాభీరుఁడవు నీవె బుద్ధి నెంచఁ-గలికి పై యేమి సేయఁ గలవొ కాని
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ!  38

సీ.  మును నందగోవత్సములఁ గాయునప్పుడు- సనునయించిరె కంజజాది
సురలు?
విటచోరచేష్టల వ్రేపల్లెఁ దిరుగు నీ- దగుమ్రొల నచ్చర లాడినారె?
నరరథాశ్వముల సంగరవీథిఁ దోలునాఁ- డెంచి దిక్పతులు భావించినారె?
మగధేశుదాడికి మథుర వీడిననాఁడు- దేవర్షు లెల్లఁ గీర్తించినారె?

తే. యల్పునిగ నెంచినారె లోకైకనాథ-నాథునిఁగ నెంచినారె ము న్దరణిఁ? జెపుమ
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 39

సీ. పూతనాకుచకుంభపూర్ణ విషస్తన్య- పాయిపై బ్రదికిన భాగ్య మేమి?
కాళియాశీవిషగ్రసన ప్రమాదంబు గడచి జీవించిన ఘనత యేమి?
చాణూరమల్లదో స్తంభ ఘట్టన కోర్చి- లబ్ధజయుఁడ వైన లాభ మేమి?
సాళ్వరాజామోఘ శక్తిప్రయోగంబు- మరలించుకొనిన సామర్థ్యమేమి?

తే. బడుగుదాసరివలె నన్నవస్త్రములకుఁ-బరుల కాశింతు విచట నీపంత మేమి?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 40

సీ. పట్టి గొల్లది రోఁట గట్ట నోపిననీకుఁ- రోసంబు లే దన్న నీసు గలదె?
జారచోరాదిచేష్టలఁ బ్రవర్తిల్లు నీ- కపకీర్తి యన్న భయంబు గలదె?
భార్యచేఁ దన్నులుఁ బడ్డవానికి నీకు- లజ్జ లే దని యన్న లాఘవంబె?
కుండంటు లే దని కొసరి మెక్కిన నీకు- హీనత లెంచిన న్యూన మగునె?

తే. కోరి దాసులు ని న్నెంత దూరుచున్నఁ-బంత మున్నదె నీ కిసుమంత యైన?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 41

సీ.  కడు దొంగతనమునఁ గని తల్లి పైచినఁ- దనబిడ్డనిగ బెంచె నిను
యశోద
జనని గర్భము దించుకొనిన వేఱొకతల్లి- కడుపుఁ జేసికొనంగ గలిగెనన్న
తండ్రి వివాహయత్నము సేయ నొల్లక- తగులుక వచ్చె నీ ధర్మపత్ని
యన్న రారాజు కీనున్న నీసోదరి- యింటికి జోగిరా నంటుకొనియె

తే.  నిట్టి నీ సంప్రదాయంబు గుట్టు బెట్టు-రట్టు సేయుదుఁ గనుము నా
భట్టుతనము
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ!  42

సీ.  పక్షంబు గల దండ్రు పాండుపుత్రులయందు- పాండవుల్ పడినట్టి
పాటులేమి!
పూర్వజన్మమునందుఁ బూజించె గజ మండ్రు- గజరాజు పొందిన గాసి
యేమి!
యల కుచేలునకు బాల్యస్నేహితుఁడ వండ్రు- నెఱిఁ గుచేలుఁడు పడ్డనెవ్వ లేమి!
ప్రహ్లాదుఁ డాజన్మభక్తియుక్తుం డండ్రు- ప్రహ్లాదుఁ డొందిన బాధ లేమి!

తే.  యెంతయాలస్యమున వారి నేలినాఁడ-విట్టిదే నీ దయారసం బెంచి
చూద
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ!  43

సీ. అనఘ మౌ విప్రసత్రాన్న మెంగిలిఁ జేసి- తీవె మున్ క్రతుభోక్త నేనే యనుచు
సవతికొమాళ్ళ సమయించి తందటిఁ- దరుగని రాక్షసాంతకుఁడ ననుచు
బంధువు లన్యోన్య వైరానుహతులుగా- నడచితి భూభారహారి ననుచు
బలిమి నన్య స్త్రీలఁ బట్టితి వెందఱి- నస్ఖలద్బ్రహ్మచర్యమతి ననుచు

తే. లోకమున నడ్డ మెవ్వరు లేకయునికి-హద్దు లే కిట్లు నడచితి వళుకు మాలి
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 44

సీ. అది యోగ్యంతరం గాలానబంధంబు- వదలించుకొని నీకు వశము గాదొ!
వేదాంత సకృద చుంబితల మంత్రావర్ణ- నల గుహలుండి రా నలవి గాదొ!
నిమి షార్ధ నిమిషాది నిత్యవేళాచక్ర- గతి నిరోధించి రాఁ గ్రమము గాదొ!
వక్రకంటక పంకవత్పూరజనమనః- కాపథంబులను గా ల్మోపరాదొ!

తే. యేమి యాలస్య మిది నీకు నేల సకల-జంతుసంతాన రక్షావిచక్షణునకు
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 45

సీ. కలిన స్తనంబుల ఘట్టించి దట్టించి- జడలచే మోది నున్నొడల నదిమి
పలుగంట్లు చేసి గోరుల నాటి దొమ్మిగా- యువతీసహస్రంబు లుపరతాది
బంధనంబుల నిన్నుఁ బైకొని తమి రేచి- రమియింప నిదురింప రాక నాఁటి
బడలిక దీర నాపఁగ రాని సుఖనిద్ర- బవళించియున్నట్టి భావ మిచటఁ

తే. దోఁచుచున్నది సంపుల్లతోయజాక్ష!-మేల్ బళా! యింత జా గేమి

మేలుకొనవె!

చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 46

సీ. నీ బొడ్డుదమ్మి లోనికిఁ జొచ్చి చూచిన- నలువకు నీలోఁతు దెలియకున్నె?

బహుసహస్రాంగనా గృహముల నినుఁ గన్న- మునిరాజు నీమాయఁ

గనకయున్నె?

నీ విశ్వరూప మెన్నికఁ జేసి పాడఁగన్న- నరుఁడు నీయురువు దా

నెఱుఁగకున్నె?

తనమనఃపీఠి ని న్ననిశ మారాధించు- హరుఁడు భవత్తత్త్వం బరయకున్నె?

తే. గరువ మేటికి నీ మర్మ మెఱుఁగ రనుచుఁ-దెలిసినమహాత్ములకు నైనఁ

దెలియకున్నె

చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 47

సీ. పురుషాకృతిగ నిన్ను గురుతుఁ బట్టఁగ రాదు- స్త్రీమూర్తి వనుచును జెప్ప

రాదు

పరఁగ నపుంసకభావ మెన్నఁగ రాదు- రూపంబు గల్గు టెఱుంగ రాదు

గుణవంతుఁడ వ టంచు గణుతింపఁగా రాదు- మర్యాద దెలియ నేమతికి

రాదు

కులజుఁడ వనుచు నిక్కువముఁ జెప్పఁగ రాదు- స్థల మెక్కడనొ కాని

తెలియరాదు

తే. వస్తునిర్దేశ మొనరింప వశము గాని-నిన్ను వర్ణింపరా దయా నిశ్చితముగ
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 48

సీ. నమ్ముదు రేరీతి నారదు నాత్మజు- మానిని జేసిన మాయవానిఁ?
దలఁతు రేరీతి నల్దలలదయము నోలి- బొడ్డుదమ్మినిఁ గన్న పురుషమణిని?
భూషింతు రేరీతి పుష్పబాణవిరోధి- విషయభ్రమితుఁ జేయు వేసగాని?
భాషింతు రేరీతి బ్రహ్మాదిమశకప- ర్యంతంబు గలిగిన వింతవాని?

తే. ని న్నెఱిఁ గెఱింగి యందఱు నన్నుతింతు-రెవ్వరికి నీవు కావలె నెంచి చూడ?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 49

సీ. ఎక్కడ నీకన్న దిక్కు లేనట్ల ని- న్నర్చింతు రబ్జగర్భాది సురలు
మఱి యెందు గతి లేనిమాడ్కి మహామును- లీయందె లక్ష్యము ల్నిలుపుకొందు
రిలఁ దరణోపాయ మెందున లేనట్లు- సజ్జనుల్ నీకథల్ చదువుకొంద్రు
పగతుర మెయ్యెడ బ్రతికెద మన్నట్లు- దునిసిరి నీచేత దనుజు లెల్ల

తే. దత్త్వ మరసిన శుద్ధబుద్ధస్వరూప-మింత మధికార మెన్నటి దేమి చెపుమ
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 50

సీ.  ఆడించెదవు బొమ్మలాటవాఁడును బోలె- సర్వచరాచరజంతువులను
కనుకట్టు గట్టెదు గారడీఁడును బోలె- మిథ్యాప్రపంచంబు తథ్యముగను
వేర్వేఱఁ దోఁతువు వేషధారియుఁ బోలెఁ- బహువిధదేవతాభద్రకళలఁ
దెలివి మాన్పు దువు జక్కులవాని చందానఁ- బ్రజల సంపద్రంగవల్లిఁ జేర్చి

తే.  యిట్టివే కద నీవిద్య లెన్ని యైన-నింక నేమిట ఘనుఁడవో యెఱుఁగరాదు
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ!  51

సీ.  కూరిమి నల తంతెగొట్టు సన్న్యాసితో- ముచ్చటించెద వేమి పుణ్యమూర్తి
సాటిగా వెలిగొండవీటి జంగముచెల్మిఁ- బచరింతు వేనాఁటి బాంధవుండు
పెలిపాపపాన్పు పై వేడ్కతోఁ బవళింతు- వది యేమి భోగిభోగాంతరంబు
పొరుగిండ్ల కేప్రొద్దుఁ బో రాఁ దలఁచునింతిఁ- బాయకుండెద వేమి భాగ్యలక్ష్మి

తే.  మంచి సహవాసములు గల్గె నెంచి చూడ-నీకె తగు నట్టివారితో బెనరు
నెఱిప
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ!  52

సీ.  అఖిలపోషకుఁడ వ న్నాఖ్య మాత్రమె కాని- కర్తవు నీవె భోక్తవును నీవె
యక్షరుండ వను ప్రఖ్యాతి మాత్రమె కాని- చర్చింప వేఱొండు సాక్షి గలఁడె
సుగుణాబ్ధి వని నిన్ను స్తుతి యొనర్చుటె కాని- నిర్గుణుం డెవ్వఁడు నీకు
మించ
విశ్వాత్ముఁడ వటంచు వినుతించుటయే కాని- చొచ్చి ని న్నెవ్వఁడు
చూచినాఁడు

తే. వినుకలులె గాని నిన్ను నీవిశ్వములను-మొద లెఱుంగుదురే నిజంబునకుఁ బిల్వ
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 53

సీ. ఒక గుణంబున నీవె సకల ప్రపంచంబుఁ- గల్పించితి వభూతకల్పనముగ
వేఱొకగుణముచే విశ్వవిశ్వప్రాణ- రక్షణం బొనరింతు వక్షయముగ
మఱి యొండు గుణముచే మండలంబులు గూడఁ- జెఱపివేయుదువు నిశ్శేషముగను
నిర్గుణంబున నీవె నిరవకాశంబుగాఁ- బట్టక యుందువు బయలు మెఱసి

తే. గుణ మొకటి గాదు తెలిసినగుణము లేదు-చేరి నినుఁ గొల్వరాదు వచింపరాదు
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 54

సీ. జీవిని జీవి భక్షింపఁ జేసితి వింతె- కొని పెట్టినావె చేతనుల కెల్లఁ?
జేసినంత భుజింపఁ జేసినా వింతె కా- కెక్కువ లెవ్వరి కిచ్చినావు?
కర్మసూత్రంబునఁ గట్టి త్రిప్పెదవు గా- కిచ్చ నొక్కనిఁ బోవనిచ్చినావె?
పెసంబృథక్త్రతుల వేఱుఁబెట్టితివి గా- కందఱి కైకమత్య మిడినావె?

తే. తెలిసె నీరక్షకత్వంబు దేవదేవ!-వేఱె గతి లేక నిన్ను సేవింప వలసె?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 55

సీ. నీరుపట్టుగ నుంట నారాయణుఁడ వండ్రు- నారాయణాఖ్యాధికార
మేమి?
బలిసి యంతట నీవె గలుగ విష్ణుఁడ వందు- రావిష్ణునామప్రభావ మేమి?
ముగురు నీపై వెలుంగఁగఁ గేశవుఁడ వండ్రు- కేశవాభిఖ్యాప్రకాశ మేమి?
సిరికి మగఁడ వై మెరయ శ్రీపతి వండ్రు- శ్రీపతినామప్రసిద్ధి యేమి?

తే. పెట్టుపేరు లనేకముల్ పుట్టుపేరు-గుఱు తెఱింగిన నీమూల మెఱుఁగవచ్చు
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 56

సీ. వేఁడని చూదక విపినవహ్నిజ్వాలఁ- ద్రావెదో తేనియఁ ద్రావినట్లు
భార మం చనక గోవర్ధనపర్వతం- బెత్తెదో పూబంతి యెత్తినట్లు
విషపుంజ మనక నాభీలాజగరజిహ్వఁ- జింపెదో ప్రాబట్టఁ జింపినట్లు
పెస నసాధ్యుండని వెరవక నరకుని- నఱికెదో పార్వేఁట నఱికినట్లు

తే. భక్తసంరక్షణ త్వరా పరవశతను-జేసినా వేమొ యూరక సేయఁగలవె?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 57

సీ. వత్సాపహరణగర్వము మాని యజుఁడు దా- నపరాధి ననుచు సాష్టాంగ
మెఱఁగె
భవుఁడు బాణున కాజి బాసట య్యె వచ్చి- భక్తునిఁ బట్టిచ్చి ప్రణుతిఁ జేసె
వజ్రి శిలావృష్టి వర్షించి లజ్జించి- తప్పు ( జేసితి నంచు దండ మిడియె
సమవర్తి భీతి నంజలిఁ జేసి యాత్మలో- కస్థితు గురుపుత్రుఁ గాను కిచ్చె

తే. క్షోణిఁ బుట్టుక మాలిన గొల్లవాని-నిన్ను నావేల్పు లోడింప నేర రేమి?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 58

సీ. కొనముట్ట హెచ్చుతగ్గుల ప్రాతఁసుద్దుల- తాతపుస్తక మొకఁ డాతతాయి
ముచ్చిలి నీటిలోఁ జొచ్చి డాఁగిన వాని- పావన మేమి వెంబడిగఁ బెద్ద
కోఱమీనంబపై యాఱొండుసంద్రము- ల్నిముసంబులో నీఁది నెమకి వాని
డొక్క వ్రక్కలుగాఁ గఱుక్కున బఱిఁ గోసి- కడ లేనినుడువు లెక్కటికి నోట

తే. మాట వెళ్ళనివానికి మగుడ నిచ్చి-యింతపనికిని నవతార మెత్తి తీవు
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 59

సీ. అబ్ధిపయఃపాత్ర మద్రికాణంధాన- మహిరాజగుణము దా రమరఁ గూర్చి
యమృతాభిలాష దేవతాసురుల్ మథియింప- గిరి మున్గం గచ్ఛపాకృతి
వహించి
నిర్వహించుట గాని సర్వకాశ్యపులలోఁ- బజ్కి_భేదముఁ జేసి పల్మ ఱాస
కొల్ప దైత్యులనోరుఁ గొట్టి యాదిత్యుల- కమృతాన్న మిడితి
వాయమరులందుఁ

తే. బక్షపాతివి గావె? యభక్తిఁ బడిరి-నమ్ముదురె యానిశాటు లెన్నటికి నిన్ను
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 60

సీ.  ఉక్కునఁ బసిఁడికన్ రక్కసుఁ డొకఁడు ప- ల్దిక్కు లోలిచి బొల్లిపక్కి మావు
నెక్కు రా తెక్కడఁ జిక్కెడు నంచు నీ- యిక్కువ లరయంగఁ గిక్కురించి
నక్కితి విలక్రిందఁ జొక్కపుఁ బంది పై- కొక్కరింపుచు నాతఁ డక్కడికిని
మొక్కరింపఁగఁ జొరఁ బొక్కతే కట వాని- డొక్కగఱుక్కునఁ జెక్కిపట్టి

తే.  నొక్కి పుడ మింత నీటిపై కెక్కఁదీయ-మక్కువ దనర్ప నది యేమి
రక్కరింపు
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ!  ౬౧

సీ.  అయవారు చదివించినట్లుగాఁ జదువక- మఱి కొట్టి తిట్టక వెఱపుఁ గొనక
తనయుఁ డెంతో పరధ్యానంబుగా నున్నఁ- దండ్రి వల్లని చెప్పఁ దగఁడె ధాత్రి
నీకుఁ గోపం బేమి నృహరిరూపంబున- స్తంభంబులోఁ బుట్టి చటులనేత్ర
దంష్ట్రానఖప్రభ దహనకీలలఁ బోలి- భగ్గు రనంగఁ బైఁబడి హిరణ్య

తే.  కశిపుఁ దునుమాడి ప్రహ్లాదుఁ గరుణ నేలి-తండటి కసహ్య మయ్యె ని
న్నపుడె కనఁగ
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ!  ౬౨

సీ.  కశ్యపుఁ డదితి ని న్గన్నవారలు గారె- పెంచిరే మరుగుజ్జుబిడ్డ వనుచుఁ
గుండిక దండంబు గోఁచితో వచ్చిన- కపటవటుండు నిక్కముగ భూమి
సురుఁడు గాఁడని యాత్మగురుఁడీయవల దనఁ- గరుణించి బలిదాత
కామితార్థ
మొసగంగ నభివృద్ధి నొంది మే లోర్వక- ధర్మంబు నాల్గుపాదముల జరుపు

తే. నట్టిదాతను విగఁద్రొక్కి యతనిసిరులు-దెచ్చి కులగోత్రభేది కీ నిచ్చకంబో
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! ౬౩

సీ. జపతపోనిష్ఠుఁడౌ జమదగ్ని కుదయించి- కరము దారుణవృత్తిఁ గత్తి కట్టి
కినుక రాజద్రోహమునకు శంకింపక- సకలభూపతుల గొంతుకలు గోసి
కార్తవీర్యార్జును కరసహస్రం బొండు- తటి గండ్రగొడ్డంట నఱికివైచి
వసుధపై రక్తప్రవాహంబు లొనరించి- తజ్జలంబులఁ బితృతర్పణములు

తే. సేసి యిల విప్రులకు ధారఁ బోసినట్టి-కీర్తియే కాని బ్రహ్మణ్యకృత్య మగునె
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! ౬౪

సీ. తా వచ్చెద నటంచు ధైర్యలక్ష్మి మహీజ- వెంట రా నడవికి వెడలినావు
సుగ్రీవుఁ డున్నచో సొమ్ము దా నిడ సీత- యాజాడ నతనిపొం దతికినావు
ముందు జానకి లంక మూర్ఛించి చొచ్చి నిన్- దెచ్చినరిపుల సాధించినావు
వైదేహి భవదంకవసతిఁ గూర్చున్నచో- భువనసామ్రాజ్యముల్ పొందినావు

తే. గట్టిగా మైథిలినిఁ జెట్టఁ బట్టినట్టి-పౌరుషము లబ్బె నేనాఁటి పూరుషుఁడవౌ
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! ౬౫

సీ. ధర్మవిఘాత మిద్ధర నీ వొనర్చిన- మూఁడులోకంబులు మ్రొసె నపుడె
జనకునికూఁతు నిచ్చను బెండ్లి యాడంగ- నరనాథకోటులు నవ్వి రపుడె
పుణ్యజనంబులఁ బోరి బాధింపంగ- సుర లద్భుతము నొంది చూచి రపుడె
సంతతాశ్రిత విభీషణు రాజుఁ జేయంగ- నల రవీంద్రులు సాక్షి నిలిచి రపుడె

తే. మంచినడవడి నడిచినా పెంచి చూడ(-గీర్తి గల మూర్తివే యిట్టి వార్త
లరయ
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! ౬౬

సీ. నమ్మని నధ్వరసాఫల్యు( గావింప- జానకీపరిణయోత్సవము గలిగె
రవినందనుని( గీశరాజ్యాధిపతి( జేయ- సేతుబంధనకీర్తి( జెంద( గలిగె
బహుదేవతాస్త్రీల బందిగంబుల( బాప(- జెఱ నున్న వైదేహి( జెంద( గలిగె
నలవిభీషణుని లంకాధినాథుని( జేయ- నెలమి నయోధ్య నీ వేల( గలిగె

తే. నబ్బె నీకు( బరోపకారైన ఫలము-లంతియే కాక నీచేత నైన దేమి?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! ౬౭

సీ. ఒకపినతల్లి మే లోర్వలే కనిచిన- విపినంబులకు( బోవు పెట్టి గల(డె?
తండ్రి మృతుండైన( దనరాజ్య మత్తఱి- నేల రాకుండిన బేల గల(డె?
యనుజుండు వల దన నాలిమాటలు విని- చెడుగిట్టి( బట్టు( బో పెడ(గు
గల(డె?
పరదేశమున నుండి బలవద్విరోధంబు- బలిపించుకొన్న వెంగలియు గల(డె?

తే. నీవు సేసినపను లిట్టి నేరుపలివె-జగదుపద్రవ మెట్లు పో( జఱచినావొ?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! ౬౮

సీ. నినుఁ గోరి కన్నతండ్రిని నీనిమిత్త మై- చింతించి మృతిఁ బొందఁ
జేసినావు
నిను వని సేవింప ననుజు నాఁకటి కేమి- యొసఁగ కీవే పండ్లు మెసఁగినావు
నినుఁ గపు ల్గొల్చి తల్చినకార్య మీడేర్పఁ- బిదపవారలఁ జెట్లఁ బెట్టినావు
నిన్నుఁ బాయ కడవికిఁ జనుదేర నిల్లాలి- నొరుపంచఁ గొన్నాళు లుంచినావు

తే. రాజకళఁ జూచి ని న్నొక రాజు వనిన-మానుషం బేది? యిది యంత
మాయ గాని
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 69

సీ. కులగురుద్వేషి నొజ్జలుగ పెన్కొని కాచి- నిష్ఠురమంత్రము ల్నేర్చినావు
పూర్వదేవతలు కాపుర మున్నపురియందు- వంచించి యగ్గిఁ బెట్టించినావు
తాతలతరమునఁ ద్రవ్వించినపయోధి- పేరుగాఁ గొంత పూడ్పించినావు
మోస మౌ టెఱుఁగక మోహించి వచ్చిన- యెలనాగముక్కుఁ గోయించినావు

తే. బళిర! నీవంటిధార్మికుఁ బ్రస్తుతింపఁ-గొదువ లింకేమి కైవల్య మెదుట
వచ్చు
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 70

సీ. శౌర్య మెక్కించి విశ్వామిత్రుఁ డూరకఁ- దొడరింపఁ దాటకఁ
దునిమినావు
వైదేహి వాక్యనిర్బంధంబుఁ ద్రోయలే- కటిముటి మారీచు నటికినావు
వెనుకంజ వైచిన విడువక పైకి రా- నరుదుగా ఖరుతలఁ దరిగినావు
మొట్టో యనుచు దేవమునులు వా రెన్నాళ్ళో- యనుసరింప దశాస్యుఁ
దునిమినావు

తే. కాని రోసంబు గలదె నిక్కముగ నీకు?-మనసు మెత్తనివాఁడ నే మనఁగ వచ్చు
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 71

సీ. కొంచెపుఁ బని దాసి నించుక దండింపఁ- బగబట్టి యది యెన్నిపాట్లు వెట్టె
బలిమినిఁ బట్టి శూర్పణఖ నాసికఁ గోయ- నది నీకుఁ బిదప నెం తలఁతఁ దెచ్చె
జిన్నతనంబునఁ జెనకి పోఁ దోలిన- మారీచుఁ డొనరించె మాయ లెన్ని
నిరపరాధుని వాలి నురుశరాహతిఁ గూల్ప- వానియిల్లా లెంత వగచి తిట్టె

తే. స్వామి పై యేమి యెఱుఁగవు స్వల్పకార్య-కారణంబున నెన్నెన్ని కతలు పుట్టె
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 72

సీ. నీపేరు వినుటకే యోపక చెవిఁ గంట- గట్టుకున్నాతనిఁ గావ నేమి?
కలన నీతోఁ గత్తిఁ గట్టుక పోరాడు- వాని సోదరుని బ్రోవఁగ బ నేమి?
బాధింపఁ దగు మహాపాత కుండటుచేరి నీవాఁడ నంటె మన్నింప నేమి?
మాయవేసముల నీ మర్మ మారయుచున్న- విమత ధూతల బట్టి విడువ నేమి?

తే. పతిత శరణాగతావన ప్రకటదీక్ష-లోకముల కబ్బు రంబుగ నీకె గలదొ?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 73

సీ.  పఱపిన శస్త్రంబె బహుముఖంబుల దైత్య- వాహినీమర్మము ల్వ్రచ్చి వెడల
ముందు దూసిన బాణమునకన్న సరి మించి- వెనుకమ్ము దైత్యుల విఱుగఁ
బొడువ
నేసినమార్గణం బెదు రెక్కి యితరాస్త్ర- మడఁచి క్రవ్యాదుల మగుడఁ జేయ
నిగిడించిన శరంబె నిర్జరారులఁ ద్రుంచి- తొడిఁదొడిఁ దనకుఁ దా దొసకుఁ
జేరఁ

తే.  దొలఁగి రసురులు కొంత నీబలిమి దెలిసె-ముష్టి నీ దెంత నీయస్త్రములదె
వింత
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ!  74

సీ.  అడవిలోఁ దెరువర్ల నుడుగక తినుచున్న- యాఁడుదాని వధించు టర్హ
మగునె?
చిక్కినవారికిఁ జేతు లెంతయుఁ జాఁచు- మొండివాని వధించ ముఖ్య
మగునె?
యెక్క డెక్కడ నైన నేఱుక తినుకాకి- కన్ను బోఁ బొడుచుట ఘనగుణంబె?
కడు ప్రేటుఁ బడి గడ్డి కఱచినఁ మారీచుఁ- దఱిమి బాధించుట నెఱతనంబె?

తే.  యెవ్వ రేరాజు లొనరించి రిట్టిపనులు?-చేసితివి యింక నె ద్దేని
సేయఁగలవు!
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ!  75

సీ. రాజకార్యపరుండు తేజోబలాధికుఁ- డాంజనేయుఁడు భృత్యుఁ డగుటఁ
జేసి
యమితశౌర్యుఁడు ప్లవంగమకులేశుఁ డినజుఁ- డెఱ లేని స్నేహితుఁడగుటఁ
జేసి
విమతమర్మజ్ఞుండు విశ్వాసభరితాత్ముఁ- డల విభీషణుఁ డాప్తుఁ డగుటఁ జేసి
సుమనస్కు లమనస్కు లమృతవాక్యంబులన్- బొసఁగ నాశీర్వదించుట జేసి

తే. లంక సాధించితివి గాని లావుచేత-నిర్జరారుల గెలువంగ నీతరంబె?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 76

సీ. నడువఁజాల దని జానకి నెత్తుకొని ముందు- నడచు విరాధుని నఱకు
టేమి?
చనవున వైదేహి చనుబిడ్డవలెఁ నోటఁ- బట్టిన య్యైంద్రికన్గొట్టు టేమి?
సీత సంతోషింపఁ జిత్రవేషముఁ దాల్చి- తిరుగు మారీచుని నరుకు టేమి?
తల్లినవలెఁ దెచ్చి ధరణీజను నశోక- వని నిల్ప రావఁణు దునుము టేమి?

తే. కోప మిటు లేమి? వారు మహాపరాధు-లైన ముక్తిప్రసాదార్హు లగుట
యేమి?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 77

సీ. వరరాజ్యకాంక్షలోఁ బట్టకుండెద పైన- సుగ్రీవునగరంబుఁ జూడరాదె?
పరధనంబున కాస పడక యుండెద పైన- నాలంక నౌకరాయి యంటరాదె?
పరయోష పై నిచ్చఁబాయ కుండెద పైన- నల శూర్పణఖముక్కు నిలుపరాదె?
పరదానవులఁ ద్రుంపఁ బంతగించెద పైన- మూల దైత్యులఁ దోలి పుచ్చరాదె?

తే. చేసిన ప్రతిజ్ఞలో నొండు వీస మైనఁ-దప్పు వోకుండ నడచిన ధార్మికుఁడవొ!
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 78

సీ. నిర్దయాత్ములె కాని నిత్యాగ్ని హోత్రాది- కర్మనైష్ఠికులైన ఘనులు గారె?
శుచిశూన్యులే కాని శ్రుత్యాదిపాఠక- ప్రకటవేదార్థబోధకులు గారె?
సత్యహీనులె కాని చంద్రశేఖరపాద-పద్మపూజానందపరులు గారె?
మాయికులే గాని మంత్ర ప్రయోగోప- సంహరణ క్రియాచణులు గారె?

తే. కులము బ్రాహ్మణ్య మగు దైత్యకులము నెట్లు-గూల్చితివి బ్రహ్మహత్యకు గొంక కహహ?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 79

సీ. ఒక్కప్రేటునఁ గూలునో వాలి బలశాలి- చెట్లుమా టొగ్గి వేసితివి గాని
మొనసి నీల్గునె పఙ్క్తిముఖుఁడు తన్నాభికా- మృతకుంభ పగలఁ గొట్టితివి గాని
కుంభకర్ణుఁడు రణక్షోణిలోఁ దీరునే- తీఱని నిద్ర నెదిర్చెఁ గాని
చిక్కునే యింద్రజి త్తుక్కున సోదరుం- డశననిద్రలు మాని యఁడఁచె గాని

తే. యింద ఱాయంబు లెరుగుదు వందువలన-మడిసి రసురులు నీచేత మడియువారె?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 80

సీ. మొసలిఁ బెట్టినకస్తి మొఱ్ఱ బెట్టినహస్తి- రక్షించితి నన్నరంబె మేమి?
తులువ పల్వురిలోన వలువ నిప్పంగ జాన- సిగ్గుఁ గాచితి నన్నపగ్గె యేమి?
బలువు శాపముచేత బండపాటిననాఁతి- బెంకుఁ బాపితి నన్న బింక మేమి?
పెద్ద మోదినభీతి బెగడి వచ్చినకోఁతి- కండ జేసితి నన్న యంద మేమి?

తే. భవభయంబున నిన్నెంత ప్రస్తుతింపఁ-గరుణఁ జేపట్ట లేని నీ ఘనత
యేమి?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 81

సీ. నీచువాసనచేత నీటిలో నుండుట- యెక్కువప్పులను రా యెత్తుకొనుట
కడుపాఁకటికిఁ దుంగకాయలు మెక్కుట- యని నోరు దెఱచి పెల్లఱచుచుంట
సిరి గల్గి బిచ్చపుఁ జిప్పఁ జేపట్టుట- చేకత్తి పరరాజుచేతి కిడుట
పట్టణప్రజకుఁ జెప్పక పాఱిపోవుట- కలు ద్రావి నిను నీవె దెలియకుంట

తే. మ్రానుపై యుంట గుఱ్ఱపుమనిసి వంట-పుడమి నాడిక సేయక విడువ
నిన్ను
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 82

సీ. ఖరు నాజిలోఁ జొచ్చి శర ముచ్చి పో నేయ- వెనుకకు లంఘించి వెఱచె
ననిరి
యనిఁ బాఱునో కోఁతి యతి మ్రానిమాటున- నేయ వాలినిఁ బొంచి యేసె
ననిరి
గరుడధ్వజుం డన్న గురుతుఁ దెల్పుట కున్న- బలభీతి శస్త్రాహి బద్ధుఁ డనిరి
బలినిఁ జంపఁగ రానివరమున యాచింప- వృత్తి నాతని భిక్ష మెత్తె ననిరి

తే. యశ మదెంతొ ప్రయాస లభ్యంబె కాని-యెంతలో వచ్చు నపకీర్తి యెఱుఁగ వేమి
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! ౮౩

సీ. ఘోరకబంధుదీర్ఘోరుదోర్దండముల్- తరిగి వచ్చిన మాట తథ్య మేని
పంక్తికంఠాత్మజ ఫణిరాజబంధమో- చనుఁడ వై వచ్చుట సత్యమేని
మైరావణాభేద్య కారాగృహముఁ గూల్చి- బ్రదికి వచ్చినపల్కు భద్రమేని
మారీచు దుస్తరమాయాభ్రమతఁ బాసి- విజయ మొందినసుద్ధి నిజమ యేని

తే. కలిత రాజోపచార భోగములఁ గీర్తి-శాలి వై యిందు మెఱయుట సాక్షి జగతి
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! ౮౪

సీ. నీ శాంతి యంభోధి నిర్భరాంబువులు బా- ణముఖంబునకుఁ దెచ్చు నాఁడె తెలిసె
నీ కోప మరి రావణైకానుజన్ము నా- నగరి రాజుగఁ జేయు నాఁడె తెలిసె
నీ కీర్తి కపటదుర్నీతుఁడౌ ధ్వాంక్షదా- నవు తప్పుఁ గాచిన నాఁడె తెలిసె
నీయభిజ్ఞత యవినిందిత సీతన్వి- నగ్నినిఁ జొరు మన్న యపుడె తెలిసె

తే. నెంచరాని గుణాఢ్యుఁడ వీవె యనుచుఁ-దెలిసి మ్రొక్కెద నితర మౌ దిక్కు లేక
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! ౮౫

సీ. జనకువాక్యమున రాజ్యవిసర్జనమె కాని- యడరు శౌర్య మొకింత విడిచినావె?
దీక్ష నాభరణము ల్డివియు మాత్రమె కాని- వర ధనుర్బా ణము ల్వదలినావె?
వ్రత మని కాంచనాంబరముఁ గట్టవు గాని- బిగువు వజ్రాంగి మై విదచినావె?
ప్రతినఁ బరార్థమే మితర మొల్లవు గాని- యభిమానధనముపై నలిగినావె?

తే. నిఖిల రక్షోవిదారణ నిర్భయాంక-వేషధారివి నీ మునివృత్తి యేమి?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! ౮౬

సీ. వెఱపించఁ గలవొ చేవిలు నీ కొసంగి తా- విగతరోషుం డైన విప్రవరునిఁ
గట్టించఁ గలవొ సాగరముపై సేతువు- మలలఁ గోఁతులమూక లలరఁ బట్టి
ఘనత నీఁ గలవొ యన్నను గొట్టి తమ్మున- కారాజ్య మా చంద్రతారకముగ
వేంచేయఁ గలవొ విన్వీథిఁ దేరగ నున్న- పుష్పకం బెక్కి నీపురికి మరల

తే. జగతి నిటు సంతతోత్సాహచరణమునకు-యుక్తి సేయుదు వోహో నీ శక్తి దెలిసె
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! ౮౭

సీ. ని న్నెదుర్కొన రాని నెపమునఁ గోపించి- గోపితహితు నూతుఁ గొట్టవలెనె?
సంబంధినోటఁ గొంచెపుమాట రా వాని- కరిపురం బలుకఁ బెకల్పవలెనె?
నిను జూచి వేడ్క నొందిన గర్వముగ నెంచి- నిండి పాఱెడు నీరు నిలుపవలెనె?
చెలికానివలె నొద్దఁ జేరి యెత్తుకొనంగఁ- గినుకఁ బ్రలంబునిఁ దునుమవలెనె?

తే. ఎంతరోసంబు గలవాఁడ వేమి నీవు-తెలివికాఁడవె బలరామ! తెలిసె నిందు
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! ౮౮

సీ. పరపురుషాకృత గురుతుగాఁ జూడక- త్రిపుర పతివ్రతాతిలకములను
విటపయుక్తి భ్రమించి విఫలభ్రమతఁజేసి- తత్పతీపతుల దుర్దాంతబలుల
హతము సేయించితి వల మహానటునిచే- రథారథాంగాశ్వసారథిశరాన
గుణనిషంగాస్త్రము ల్కోరినట్లుండు నే- సమకూర్చి యసురుల సంహరించి

తే. సాహసుఁడ వైతిని న్నుంచి శంకరుండు-త్రిపురసంహరుఁ డను నాఖ్యఁ దెచ్చుకొనియె
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! ౮౯

సీ. సకల వర్ణంబులు సంకరంబులు జేసి- యఖిల ధర్మములు శూన్యములు సేసి
భూతలంబును బాపభూయిష్ఠముగఁ సేసి-పరగఁ బ్రపంచంబు భ్రష్టు సేసి
కలి విజృంభించిన కడపటనా నీవు- తురగవాహనుఁడ వై దోర్విరాజి
ఖడ్గచంచద్ధారఁ గలుషాత్ముల వధించి- శిష్టసంరక్షణ సేయు టెల్ల

తే. ననిశము చరాచరాది జీవావనైక-జాగరూకుఁడవా నీవు జాగు దెలిసె
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! ౯౦

సీ.  భువనమోహన! కృష్ణమూర్తివి నీ వేని- ఆలీల లిచ్చట నాడవలదె?
బలసముజ్జ్వల కామపాలుఁడ వీ వేని- దీపించి యాబల్మిఁ జూపవలదె?
వీరనృసింహావతారుఁడ వీ వేనిఁ- దత్తేజ మింతైనఁ దాల్పవలదె
సత్యవిక్రమ! రామచంద్రుఁడ వీ వేని- ఆపౌరుష మొకింత చూపవలదె?

తే.  యెంచ దేవర దైవమో యీవె కాని-చూపఱకు నీదు మహిమను
జూపవలదె?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ!  91

సీ.  ఆలగాపరివాఁడ వనక నిన్నఖిలవే- దాంతమార్గ విహారి వందు నేమి?
హలముఁ బట్టినవాఁడ వనక న్బహువిధా- జాండనిర్వాహుఁడ వందు నేమి?
యలసారివాఁడ వంచనక నిన్ను సమస్త- శాస్త్రప్రపూర్ణుఁడ వందు నేమి?
యడవి ద్రిమ్మరివాఁడ వనక నిన్సకల లో- కాపన్నివారుఁడ వందు నేమి?

తే.  పుడమి నీ దగు కొంచెపునడత లెంచ-కభినుతింతునె లోకైక విభుఁడ
వనుచు
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ!  92

సీ.  మామయింటికిఁ బోవ మంచితీర్థము పుట్ట- దతఁ డంత కారువాఁడతఁడె
సుమ్ము
పునుక కంచము తోలుపుట్టంబు గలమిత్రుఁ- డెందు నన్నముఁ జెట్టు నేమి
గప్ప
మాటమాత్రం బైన మగువ నో రాపదు- కొడుకు పెట్టునె తలగొట్లమారి
యన్నది మేషాండ మున్న దిచ్చే దొక్క- తొట్టిగొ డ్డది నీకుఁ దోలు నేమి

తే. ఎవ్వరింటికిఁ బోయిన నేమి ఫలము-ఉన్నచో నుండి సిరులఁ బెంపొందు మయ్య
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 93

సీ. దుర్జనభంజనోర్జ్యుక్త సుదర్శన- ధారివే నీవు యదార్థముగను
శాత్రవభయద విస్వన పాంచజన్య భూ- షిత కరాంబుజుఁడవే సిద్ధముగను
మత్తారిభేదనాయత్త కౌమోదకి- నిజకరభరితమే నిశ్చయముగ
ఘోరవిద్విడ్రక్త ధారార్ద్రనందక- సంధానపాణివే సత్యముగను

తే. సన్నుతామోఘ బాణైకశార్ఙ్గచక్ర-శయుఁడవే నమ్మవచ్చునే స్వామి! నిన్ను?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 94

సీ. ఇల్లు రత్నాకరం బెన్నాళ్ళకును జాలు- జీవనం బొరుల యాచింపవలెనె?
ఇంట మహాలక్ష్మి యెప్పుడు దాండవం- బొనరించు నొకఁడు నీ కొసఁగవలెనె?
స్థిరత లోలోన నిక్షేపించు ధనము నెం- చఁగ రాని దొకరిఁ జేఁ జాపవలెనె?
పంటపైరులకాఁపు కంటఁ గాయుచునుండు- కోరికఁ బెరసొమ్ము గొనఁగవలెనె?

తే. ధాత్రి నెవ్వరి రక్షింపఁ దలఁచినావో-కోరువారలచేఁ బూజ గొందు వింతె
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 95

సీ. అబ్ధికన్యా వివాహ మహోత్సవము నాఁడుఁ- జూడలే దిచ్చోట జూడఁ గలిగె
జానకీకల్యాణసంభ్రమం బానాఁడు- జూడలే దిచ్చోట జూడఁ గలిగె
భోజసుతోద్వాహ భూరివైభవమందుఁ- జూడలే దిచ్చోటఁ జూడఁ గలిగె
రేవతీపరిణయ శ్రీవిలాసంబపుడు- చూడలే దిచ్చోటఁ జూడఁ గలిగె

తే. ననుచు నిట రాజ్యరమఁ బెండ్లియాడ-నిన్నుఁ బ్రజలు సేవించి
సంతోషభరితులైరి
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 96

సీ. అఖిలలోక స్థాపనాచార్యమణి వయ్యు- నిజభక్తగురునిచే నిలుపుకొన్న
గర్భస్థితానేక కమలజాండుఁడ వయ్యు- నొండుకోపెలని జెల్వొందుచున్న
బహుచరాచర భూతపరిపాలకుఁడ వయ్యు- భక్తార్పితార్థము ల్పట్టుచున్న
హరచతుర్ముఖ దేవతాగోచరుఁడ వయ్యు- నెప్పు డు దర్శనం బిచ్చుచున్న

తే. నిన్ను సేవింప రెవ్వరో పెన్నిధాన-మెదుట నుండంగఁ గనిమూసి
యేఁగువారె
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 97

సీ. కైలాస మేరు సంకాశ నాగాశన- స్కంధంబుపై రథోత్సవము గల్గఁ
జందనమందార సంతానకల్పక- వనముల మృగయోత్సవమ్ము గల్గ
రంగత్పయఃపయోరాశి వీచికలపై- వర్ణింప డోలోత్సవంబు గల్గ
బహుఫణారత్న శుంభద్భుజంగమ భోగ- వసతిఁ బర్యంకోత్సవంబు గల్గ

తే. బరకృతోత్సవ మిచ్చుట బ్రాఁతె నీకు-భక్త జనులకు నేత్రోత్సవంబె కాని
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 98

సీ. కోరిక లీను వైకుంఠంబులోని- లోననగరిలో నామూల నవ్యదివ్య
సౌధంబుదాపలి సరసమందారవ- నాంతరామృత సరఃప్రాంతచంద్ర
కాంతోపలోత్పల కల్పితపర్యంక- సకల సౌభాగ్య లక్షణనివాస
లక్ష్మీమనోజ్ఞ విలాసివశీకృత- సంభోగసామ్రాజ్యసంతతాభి

తే. రామమూర్తికి వాంఛేతర ప్రపంచ-మేమి గావరె లీలార్థ మింతె కాని
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 99

సీ. గుఱుతుగ సద్భక్తకోటి కీనాఁటికి- విడరాని బహుఋణస్థుఁడవు నీవు
సేవకు లెన్నెన్ని త్రోవలఁ జనుచున్న- వదలక యనుసరించెదవు నీవు
నిజదాసు లాత్మేచ్ఛ నిలిపి రెచ్చో నిన్నుఁ- దొలఁగ కచ్చోటనే నిలచె దీవు
శ్రితు లంబలియు నైనఁ జేఁ జూప నది యెంత- యమృతభోగంబుగా నలరె
దీవు

తే. జగము లన్నియు నీకు వశ్యము లటంటి-వీవు నిజదాసవశ్యుఁడ వెంత
ఘనత?
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 100

సీ. వెనుక వేసుకొని యుర్వీనాథకోటులు- సైంధవుఁ గావంగఁ జాలినారె?
ధర నేయు తనసుతు శిర మెవ్వఁడతఁ డీల్గ- శాపించి సింధురా జోపినాఁడె?
సాటింతు నాసర్వసైన్యంబు లని కర్ణు- చేశక్తి నరు నేయఁ జెప్పినారె?
పరులచే నొవ్వని పంతంబు గలభీష్ము- డర్జునాస్త్రంబుల కాఁగినాఁడె?

తే. మనుజయత్నంబు బల మెంత మాత్ర మీవు-నిజము కరుణించు నాతఁడే విజయుఁ డరయ
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 101

సీ. ఆగామి సంచిత ప్రారబ్ధము లటుండ- నిజజన్మమందు నే నెల్లవేళ
నఘములే చేసితి నని యుష్మత్సుధా- సదృశ నిర్హేతుక జాయమాను
కరుణాకటాక్ష వీక్షణ మెంచ కెప్పుడో- ప్రసరింపవలె నే నపారదురిత
వారధిఁ దరియింపవలెఁ గాని గతి యితః- పర మెఱుంగను భక్తపాలనాంక!

తే. శేషపర్యంక! రాజ్యలక్ష్మీ సహాంక-ప్రధననిశ్శంక! యదుకులాంబుధిశశాంక!
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 102

సీ. పూర్వకవీంద్రులు పుణ్యఫలం బేమి- సాక్షాత్కరించి యస్మత్పరంబు
గా గద్యపద్యముల్ గల్పించు మనిన వే- వర మొసంగితి వండ్రు వాంఛఁ జేసి
నేర్చు నట్లుగఁ గూర్చి నేఁటి కవిత్వంబు- నీకంకితముఁ జేసి నెనరు దోఁపఁ
జేదోయి యొగ్గిన శ్రీపాదరజ మింత- నామీఁదఁ బాఱ నీ వేమి సామి

తే. కృపకుఁ బాత్రముఁ జేయు మక్షీణభాగ్య-లక్షణాంచిత పాదపల్లవకరాబ్జ!
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 103

సీ. కావ్యదోషము లెఱుంగని మత్కవిత్వంబు- విద్వన్నుతంబుఁ గావించినావు
బహిరంత రింద్రియ పరిశుద్ధి లేని నా- తలఁపులోపల వచ్చి నిలచినావు
పుణ్యకర్మ మొకింత పూని సేయని నన్నుఁ- బెద్దలచేత మెప్పించినావు
పురుషప్రయత్నంబు గురు తెఱుంగని నన్ను- భుక్తి గల్గఁగ జేసి ప్రోచినావు

తే. పతితుఁ జేపట్టినావు చేపట్టినావె-యన్యగతిఁ బోవనీయకు మార్తరక్ష!
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 104

సీ. శబరి యెంగిలిపండ్లు చవిఁజూచు ననుకంప- కుబ్జ గంధము పూఁతఁ
గొన్నకరుణ
పాంచాలి కోర సాపడిన దయారతి- గోపమ్మ యుగ్గుఁబాల్ గ్రోలుకృపను
మాలికుఁ డొసఁగు తోమాలెఁ దాల్చినప్రేమ- ద్విజుని కొం గటుకులు దిన్నకూర్మి
గుహుఁడు పాదములు బట్టుట కుల్కు నెనరును- నుడుతదాస్యమునకుఁ
బొడము ప్రేమ

తే. శతక మంగీకరింపుము జగతి జనకుఁ-డర్భ కావ్యక్త భాషల నలరి నట్లు
చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హత విమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ! 105

సీ.  శతక మొకటి 'మనసా హరిపాదము- లాశ్రయించవె' యని యల్లినాఁడఁ
గరిమ 'రామా! భక్త కల్పద్రుమా!' యని యొప్పగా శతకంబుఁ జెప్పినాఁడ
నలరులదండ మీ కనఁగ 'హంసలదీవి- గోపాల శతకంబుఁ' గూర్చినాఁడ
యుష్మ దంకితముగా నూహించ శకమ మీ- నంచితంబుగ రచియించినాఁడ

తే.  భవదనుగ్రహ కవితచేఁ బ్రబలువాఁడ-నవని గాసుల పురుషోత్త
మాఖ్యవాఁడ
చిత్రజిత్ర ప్రభావ దాక్షిణ్యభావ-హతవిమతజీవ శ్రీ కాకుళాంధ్ర దేవ!  106